# 'పైలా' సేవలు అమోఘం



విశాఖపట్నం : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు ఆర్థిక సాయం చేసిన దాతలను, వాటి అమలులో ప్రతిభావంతంగా పని చేసిన సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఆదివారం విశాఖలో ఏపీ జన్మభూమి, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 12 ప్రతిభావంతమైన పనితీరు కనబరిచిన దాతలను, టీచర్లను మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ( ఉత్తర అమెరికా ) జయరాం కోమటి ఘనంగా సత్కరించారు. ఏపీ జన్మభూమి సమన్వయకర్త, తెలుగుదేశం నేత పైలా ప్రసాదరావు మాడుగుల నియోజకవర్గ పరిధిలోని 24 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు ఆర్థిక సాయం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డ్యాష్ బోర్డు ఆధారంగా మాడుగుల నియోజకవర్గ పరిధిలోని కింతలి, చౌడువాడ పాఠశాలలు డిజిటల్ తరగతుల వినియోగంలో మంచి ప్రతిభను కనబరిచాయి. డిజిటల్ తరగతులకు ఆర్థిక సాయం అందించిన పైలా ప్రసాద రావు తరుపున ఆయన తండ్రి పైలా సన్యాసిరావు ను, పాఠశాల టీచర్లను ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా కోమటి జయరాం, మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు గ్రామీణ విద్యా వికాసం కొరకు చేస్తున్న సేవలను కొనియాడారు.

### పదవీ విరమణ పొందిన వారికి

# అనేక సంక్షేమ కార్యక్రమాలు



మర్రిపాలెం : మాధవధార రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేసన్ 32వ వార్షికోత్సవం అదివారం భరద్వాజ క్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 39వ వార్డు మాజి కార్పొరేటర్, సంఘం అధ్యక్షులు సనపల సీతారామాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారికి సంఘం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు అకాల మరణం చెందితే దహన ఖర్చుల నిమిత్తం రూ. 6000 అర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా సభ్యుని బార్య మరణిస్తే రూ. 3000 అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి విశేశ కృషి చేస్తున్న అందరికి ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వైవి.సత్యనారాయణ, మాధవధార పోర్టు అధ్యక్షులు సనపల చినవెంకటరావు, స్టీల్ ప్లాంట్ గౌరవ అధ్యక్షులు పైడి వెంకటరమణ, రైల్వే అధ్యక్షులు వావిలపల్లి వెంకటరావు, నేవల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి పేడాడ సంతోష్‌కుమార్, ఎన్‌జివోఎస్ సంఘం ప్రతినిధి పూజారి నళిని, శ్రీ మాధవ యువజన సమాజం కోశాధికారి సనపల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని ఎంవిపి కాలనీ సెక్టార్-5లో గల గిరిజన భవన్‌లో 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ అవతరణ దినోత్సవ వేడుకలు సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సంఘ అధ్యక్షుడు ఓలేటి రామలింగం, కార్యనిర్వాహక అధ్యక్షుడు లక్ష్మినాయక్, ప్రధాన కార్యదర్శి అరగడ సింహాచలం నాయుడు, కొక్కుల రామారావు, పొంగి చినరాము నాయుడు, బాగా సత్యారావు, తదితరులు

# విద్యార్థులు ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలి



విశాఖపట్నం : ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా సాగర్‌నగర్ ఇస్కాన్ హరేకృష్ణ ప్రాంగణంలో విద్యార్థులకు వివిధ అంశాలపైన సాంస్కృతిక పోటీలు నిర్వహించినాము. ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. విశాఖ నగరానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు 2000 మందికి పైగా పాల్గొని వారి ఉత్సాహాన్ని కనబరిచారు. ఈ పోటీలను ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబాదాస్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం సాంబాదాస్ ప్రభుజీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తదుపరి విచ్చేసిన విద్యార్థులందరికీ ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులకు సాంస్కృతిక పోటీలలో భాగంగా భగద్గీత శ్లోక పోటీలు, కృష్ణా టెస్ట్, చిత్రలేఖనం, వ్యాసరచన, పెన్సిల్ స్కెచింగ్, పాట్ పెయింటింగ్, పోస్టర్ మేకింగ్‌తో పాటు వివిధ అంశాలపై సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఇస్కాన్ మాతాజీ సారథ్యం వహించారు. 2000 మందికి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు.

పై కార్యక్రమంలో ఇస్కాన్ నగర శాఖ అధ్యక్షులు సాంబాదాస్ ప్రభుజీ, ఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని, జీవితకాల సభ్యులు, ఇస్కాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు హ్యాండ్‌లూమ్ వాక్

విజయనగరం: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీన జిల్లా కలక్టర్ కార్యాలయ ఆవరణలో గల గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ భవనం వరకు ఉదయం 9.00 గంటలకు " హ్యాండ్‌లుమ్ వాక్" నిర్వహించబడునని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కె.పెద్దిరాజు తెలిపారు. తదుపరి చేనేత దినోత్సవంలో భాగంగా అంబేద్కర్ భవనంలో సంయుక్త కలక్టర్-2 విజయనగరం వారి ఆధ్వర్యంలో చేనేత సంఘాల అధ్యక్షులు మరియు చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించబడునని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



వీనస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివారం దేశ భక్తి గీతాలు, సినీ గీతాలు, వాద్య సంగీత పోటీలు రామ్‌నగర్ లయన్స్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు డి.ఇ. రాణి, ముఖ్యఅతిధిగా నందికా శ్రీనివాస రెడ్డి, పీలా వెంకట అప్పలనాయుడు, పిల్లి రమణా రెడ్డి, ఎవిసిఎన్ నాగేశ్వరరావు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆచూకీ తెలియజేయండి



విశాఖ క్రైం : ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం మద్దిలపాలెం బస్టాండ్ వద్ద తప్పిపోయిన మైలపల్లి లక్ష్మి (48) కనబడుట లేదని ఆమె భర్త ఎల్లాజీ రావు 3వ పట్టణ పోలీసు స్టేషన్ (ఎంవిపి జోన్)లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ లక్ష్మణరావు కేసు దర్యాప్తు చేస్తూ తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లాకు చెందిన బుచ్చన్న కోనేరు ఉత్తర గట్టు వద్ద గల డోర్ నెం. 10-8/2-97లో నివసిస్తున్న మైలపల్లి లక్ష్మి విశాఖపట్నం మద్దిలపాలెం వచ్చేసరికి కనిపించ లేదంటూ ఆమె భర్త ఎల్లాజీరావు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ ఫోటోలో గల వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లైతే 3వ పట్టణ పోలీసు స్టేషన్‌కు సమాచారమందించవలసిందిగా ఎస్ఐ లక్ష్మణరావు తెలియజేశారు. **ఫోన్ నెం. 0891-2755348, 8712312384, 9492995747, 9502012517 నెంబర్లలో సంప్రదించవచ్చునని ఎస్ఐ తెలియజేశారు.**

# ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తాం

విజయనగరం: ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారంటూ వైఎస్ఆర్‌సిపి అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకటించడం స్వాగతిస్తున్నామని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్యవైశ్యులలో ఆర్థికంగా వెనుకబడిన వారి సంఖ్య నానాటికి పెరుగుతున్న తరునంలో తమ ఆవేదనకు అందరికంటే ముందుగా స్పందించిన జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డికి జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలిపేందుకు మంగళవారం హైదరాబాద్ లోటస్ పార్క్‌లో కలవనున్నామన్నారు. 2 సం॥లుగా ఆర్యవైశ్య మహాసభ ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వినతి పత్రాల ద్వారా రాజకీయాలకు అతీతంగా అందరి ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని, జగన్‌మోహన్ రెడ్డి స్పందించడం తమకు కొండంత బలానిచ్చిందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లా అయిన విజయనగరం నుంచి కోలగట్ల వీరభద్రస్వామికి ఎమ్మెల్సీ ఇవ్వడం బట్టి ఆర్యవైశ్యుల పట్ల జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న అభిమానం మరచిపోలేనిదన్నారు. విలేఖరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వెత్సా సత్యనారాయణ మూర్తి, ఎమ్‌సిఎచ్ గుప్తా, ఒబ్బిలిశెట్టి ఏడుకొండలు, మండవిల్లి వెంకటరాజు, వజ్రపు నేతాజీ, అడ్డా నరశింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## మర్యాద పాటించండి

వారికి తమ లక్ష్యంపై శ్రద్ధ ఉన్నట్లు వెల్లడవుతుందని పేర్కొంది. న్యాయ పరిపాలనకు మర్యాద భావన అత్యధికంగా దోహదపడుతుందని తెలిపింది. జస్టిస్ తర్లోక్ సింగ్ చౌహాన్, జస్టిస్ అజయ్ మోహన్ గోయెల్ డివిజన్ బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను ప్రభుత్వోద్యోగులందరికీ తెలియజేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కోర్టుకు హాజరయ్యే ప్రభుత్వోద్యోగులకు డ్రెస్ కోడ్‌ను విధిస్తూ జార్ఖండ్ హైకోర్టు ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## యోగి ఆదిత్యనాథ్ రాజీనామా

పగ్గాలు చేపట్టిన ఆరు నెలల్లోగా ఆయన యూపీ ఉభయ సభల్లో ఏదో ఒక చోటి నుంచి ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఇప్పటికే యూపీ సీఎంగా నాలుగు నెలలు పూర్తి చేసుకున్న యోగి ఆదిత్యనాథ్ 6 నెలల పదవీకాలం సెప్టెంబర్ 18తో పూర్తి కానుంది. కాగా, యోగి మంత్రివర్గంలోడిప్యూటీ సీఎంగా ఉన్న కేశవ్ మౌర్య కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉన్నప్పటికీ ఇంకా రాజీనామా సమర్పించలేదు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణను దృష్టిలో ఉంచుకుని పార్టీ నుంచి ఆయనకు ఆహ్వానం వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అలాకాని పక్షంలో ఆయన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది.

## ఇంతటి దారుణానికి ఎవరూ సాహసించరు

ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీపీఎంకు చెందినవారే రాజేశ్‌ను హత్య చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. రాజేశ్ కుటుంబాన్ని ఓదార్చిన అనంతరం అరుణ్ జైట్లీ మాట్లాడుతూ రాజేశ్ చేసిన త్యాగం ప్రతీ కార్యకర్తను ప్రేరేపిస్తుందని చెప్పారు. ఈ కష్టకాలంలో రాజేశ్ కుటుంబానికి కార్యకర్తలంతా అండగా నిలవాలని కోరారు.

సీపీఎం కార్యకర్తల దాడిలో గాయపడిన ఆరెస్సెస్ నేత జయప్రకాశ్‌ను జైట్లీ పరామర్శించారు. జయప్రకాశ్‌పై ఎనిమిది నెలల క్రితం దాడి జరిగింది.

## పాదయాత్రకు బ్రేక్

యాత్రకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకుని ఆయన్ని వారం పాటు గృహ నిర్బంధం చేశారు. ఆ తర్వాత ఆయన పాదయాత్ర చేపట్టేందుకు ప్రయత్నిస్తుండగా రోజూ పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపించేస్తున్నారు. ముద్రగడకు మద్దతుగా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి.

## రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా ప్రజాసంక్షేమానికి లోటులేదు

చంద్రన్న బీమా, సీసీ రోడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం, స్వర్గపురుల నిర్మాణాలు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. సత్తెనపల్లి లాంటి వెనుకబడిన నియోజకవర్గం ఆదివారం రాష్ట్రంలో ఒకటవ స్థానంలో దూసుకుపోతుందంటే దానికి ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు నాకు సహకారం అందిస్తున్న మంత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులను అభినందించారు. ప్రత్యేకంగా మంత్రి అయ్యన్నపాత్రుడు సత్తెనపల్లి , నరసరావుపేట నియోజకవర్గాల అభివృద్ధికి ఎనలేని తోడ్పాటును అందించారు. సమాజంలో ప్రభుత్వం ఎన్ని పనులు చేసినా దానికి ప్రజల తోడ్పాటు ఉంటేనే అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళగలమని అన్నారు. ఈపరంగా నాకు సహకారం అందించిన రెండు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు అన్నారు.

### మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి లాంటి వెనుక బడిన నియోజకవర్గమును రాష్ట్రంలోనే అబివృద్దిలో నంబర్ వన్ స్థానమునకు తీసుకువెళ్ళిన ఘనత స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారికే దక్కుతుందని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నేను రాష్ట్రంలో అబిమానించి స్ఫూర్తి గా తీసుకునే నాయకుల్లో ఎన్టీఆర్ చంద్రబాబు, స్పీకర్ కోడెల అని అన్నారు. నేను రాజకీయాలలోనికి వచ్చినపుడు డాక్టర్ కోడెల శివప్రసాదరావును కలవటానికి చాల ప్రయత్నిచాను, నరసరావుపేట బహిరంగ సభలో ఆయన స్పీచ్, ఆయనకున్న ప్రజాదరణ చూసి నేను స్ఫూర్తి గా తీసుకున్నాను. మన రాష్ట్రంలో మహిళల్లో ఇంత చైతన్యం వచ్చి అన్ని రంగాల్లో ముందుకు వేళుతున్నారంటే అదంతా ఎన్టీఆర్ కృషి అన్నారు. మహిళలకు ఇంటితో పాటు విద్యా, రాజకీయలలో రిజర్వేషన్ తో పాటు రాష్ట్రంలో మహిళా విశ్వ విద్యాలయము ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హామిలన్ని సకాలంలో నెరవేరుస్తున్న ఘనత ప్రభుత్వానిదే అని మంత్రి అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుని ప్రతిపక్షనేత జగన్ కాల్చివేయాలన్న భాద నన్ను ఎంతగానో భాదించింది. ఇలాంటి వ్యక్తీ ప్రవర్తనకు భవిష్యత్తులో ప్రజలే ఓట్ల రూపంలో సమాదానం చెప్తారని అయన అన్నారు. గతంలో రాష్ట్రంలో గ్రామంలోని ఏ రోడ్డుకు వెళ్ళినా మట్టి బురదతో వుండేది నేడు ఈ ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎటు చూసినా సీసీ రోడ్లతో గ్రామాలన్ని సిమెంట్ రోడ్ల మయయ్యాయి. రాష్ట్రం విడిపోయేనాటికి 16 వేల కోట్ల లోటు బడ్జెట్టులో ఉన్నా పంచాయితీ, స్మశానవాటికలు, అంగన్ వాడీ భవనాలు, సీసీ రోడ్లు, వంట గ్యాస్, పించన్లు, రేషన్ బియ్యం, ఉచిత విద్య, ఎన్టీఆర్ ఆరోగ్య రక్ష ఇలా సంక్షేమ పదకాలన్నీ నిర్విరామంగా అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, స్మశానవాటికల నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధించిన స్పీకర్ రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు. పట్టిసీమకు ప్రతిపక్షం అడుగడుగునా అడ్డుపడింది. కానీ నేడు విశాఖ జిల్లాలో ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతూ పంటలు సస్యశ్యామలంగా పండుతున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం ప్రతిపక్షం అదేస్థాయిలో అడ్డుపడుతుందన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పించను పథకం ప్రవేశ పెట్టింది అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 200 రూపాయిల పించన్ ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారు. ఇప్పుడు 1000 రూపాయిల పించన్ ఇస్తున్న మనం గొప్పలు చెప్పు కోవాలా? లేదా? అని ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో చంద్రన్న బీమా వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడకుండా చంద్రబాబు ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని అన్నారు. ఈసందర్భంగా 267 డ్వాక్రా గ్రూపులకు బ్యాంకు లింకేజి క్రింద 10 కోట్ల 76 లక్షల రూపాయిలు, శ్రీనిధి క్రింద 79 గ్రూపులకు 5 కోట్ల 76 లక్షలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద 396 మందికి 1 కోటీ 68 లక్షలు, చంద్రన్న భీమా క్రింద 10 మంది లబ్దిదారులకు 26 లక్షల 15 వేల రూపాయిల చెక్కులను సభాపతి, మంత్రి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా విదేశీ విద్యకు ఎంపికైన పేద ముస్లిం విద్యార్థినికి 10 లక్షల రూపాయిల చెక్కు, దుల్హన్ పథకం క్రింద 33 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికీ 55 వేల రూపాయిల చొప్పున 16 లక్షల 50 వేల రూపాయిలు, మౌజాం ఇమామ్ గౌరవ వేతనం క్రింద 32 మందికి 15 లక్షల 68 వేల రూపాయిలను అందించారు. అంతకముందు సత్తెనపల్లి మార్కెట్ యార్డులో రైతులకు భూసార పరిక్షా కేంద్రాన్ని పరిశీలించార, రైతులకు రాయితీపై విత్తనాలను అందజేశారు. గేదెలను కూడా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్పీకర్, మంత్రితో పాటుగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కోడెల శివరామ్, సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర దివ్యాంగుల కమీషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, ఆర్డీఓ బి శ్రీనివాసరావు నాయకులు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## బడి రుణం తీర్చుకుందాం

డిజిటల్ తరగతులను ప్రారంభించామన్నారు. రాబోయే రోజుల్లో వర్చువల్ క్లాసులు కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నారవి అందులో భాగంగా 23,209 కోట్లు నిధులు మంజూరు చేసి ప్రతీ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి రోజు డిజిటల్ తరగతుల నిర్వహణపై ముఖ్యమంత్రి డాష్‌బోర్డ్ ద్వారా గమనిస్తున్నారన్నారు. అనంతరం మంత్రి డిజిటల్ తరగతుల నిర్వహణకు పాలుపంచుకుంటున్న ఎన్‌ఆర్ఐ విద్యార్థులు రఘురామ్, గౌతమ్, గణేష్, ధీరజ్ తదితర విద్యార్థులతో వీడియో కాల్ ద్వారా ముఖాముఖి సంభాషించారు. ప్రవాసాంధ్రుల జన్మభూమి స్ఫూర్తితో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఎస్. రాయవరం మండలం ఉమ్మవరం జిల్లా పిరషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు ఊహించని పరిణామమని క్లాసు రూమ్‌లను మినీ థియేటర్లుగా మార్చి విద్యాభివృద్ధి జరగడం అభినందనీయమన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 3 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రతీ సంవత్సరం ఎంసెట్ మన రాష్ట్రంలో డిజిటల్ తరగతుల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో చంద్రంపాలెం స్కూల్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉపాధ్యాయుల కోసం ఏకీకృత సర్వీసు రూల్స్‌ని రాష్ట్రపతి ఆమోదించారని అందుకోసం మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పలు పాఠశాలలలో విజయవంతంగా నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులకు చెందిన 12 మంది ప్రధానోపాధ్యాయులకు మంత్రి మెమెంటోలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్ఐ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఉత్తర అమెరికాలో స్థిరపడిన జయరాం కోమటి, ప్రతినిధులు గారపాటి ప్రసాద్, అలోక్ సాయిరాం, రాజాసూరపునేని, కే.సి. చెరుకూరి, జిల్లా పరిషత్ సిఇఓ జయప్రకాష్ నారాయణ, జిల్లా విద్యాశాఖాదికారి నాగమణి, జిల్లాలోని ప్రధానోపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రతకు మారు పేరు రక్షాబంధన్

## వి.జె.ఎఫ్.లో ఘనంగా వేడుకలు



విశాఖపట్నం : పవిత్రతకు మారుపేరు రక్షాబంధన్‌నని, ప్రపంచశాంతికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందని, టీడీపీ రూరల్ అధ్యక్షులు, యలమంచిలి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఆదివారం వైజాగ్ జర్నలిస్ట్‌ల ఫోరం - ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సోదరభావం పెంపొందించడానికి, శాంతిని నెలకొల్పడానికి వి.జె.ఎఫ్. చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. స్నేహజ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, కళా ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ జహీర్ అహ్మద్, డాక్టర్ పి.వి. రమణమూర్తిలు మాట్లాడుతూ రక్షాబంధన్ నుంచే ఆగష్టులో పండుగలన్నీ ప్రారంభమవుతాయన్నారు. స్నేహితుల దినోత్సవం, రక్షాబంధన్, స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఇలా అన్నీ కూడా అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నదే తమ అభిమతమన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ప్రతినిధి రమ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని అందించే పరమాత్ముడు నిరంతరం అందుబాటులోనే ఉంటారన్నారు. ఆధ్యాత్మిక యుగానికి ఆదిదేవుడు పురుషుడే అయినప్పటికీ శాస్త్రాలు పరిశీలిస్తే స్త్రీలకు కూడా ఎంతో సముచితస్థానముందన్నారు. మౌంట్‌ఆబులో సెప్టెంబరు 15 నుంచి జరిగే జాతీయ మీడియా సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్ట్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం, రక్షాబంధన్ వంటి వేడుకలు సోదరభావాన్ని పెంపొందించడంలో మరింత ముందువరుసలో వుంటాయన్నారు. సభ్యుల సంక్షేమం కోసం అన్ని కార్యక్రమాలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలోనూ ముందుంటామన్నారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఆయా కార్యక్రమాలు చేపట్టకలుగుతామన్నారు. విద్య, వైద్య అంశాలలో ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు అతిథులందరికీ రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, జి. గయాజ్, వరలక్ష్మితో పాటు వీడియో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జోగారావునగర్ ఇండ్లు అక్రమకూల్చివేతను ఖండించండి - సిపిఎం డిమాండ్

విశాఖపట్నం : విశాఖనగరపరిది కంచరపాలెం ప్రాంతంలో జివిఎంసి అధికారులు పోలీసుల సహాయంతో పేదవారు నివసించే జోగారావు నగర్, గంగానగర్ ఏరియాలలో 60 ఇంళ్ళను తోలగించడాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖనగర కమిటీ ఖండిస్తుంది.

జివిఎంసి 35వార్డుపరిదిలో జొగరావునగర్ పరిసరప్రాంతాలలో ఈరోజు ఉదయం నుంచి జివిఎంసి అధికారులు దేశ సరిహద్దులో సర్జికల్ ఎటాక్ జరిపినట్లు శత్రుదేశంపై దాడులు చేసినట్లు బుల్డోజర్స్,ప్రొక్లెయినర్స్ తో పెదప్రజలపై తమ ప్రతాపాన్ని చూపుతున్నరు, గత 40 సంవత్సరాలుగా జోగరావునగర్ లో సుమారు 60 కుటుంబాలు నివాసం ఉన్నారు.

బాలింతలు, ముసలివారు, చిన్నపిల్లలు అనిచూడకుండ రోడ్డుపైకి గెంటివేసి ఇండ్లను తోలగిస్తున్నారు, ఇంత జరుగుతున్నా స్థానిక ఎంఎల్ఎగాని, ప్రజాప్రతినిదులు గాని రాలేదు. రోజు కూలి చేసుకొని జీవనం గడుపుచున్నారు, ఇటువంటి వారిపై తేలుగుదేశం ప్రభుత్వం తమ ప్రతాపం చూపడం దుర్మార్గం, ఈ ఇండ్లకు సర్వేచేసి పట్టాలు కుడా ఇచ్చారు.

ఆ సంతోషం తీరకముందే తేలుగుదేశం ప్రభుత్వం మరోప్రక్క ఈ ఇండ్లు కూల్చివేసి పేదలపైన తన ప్రతాపం చూపుతుంది, నగరంలో ప్రభుత్వ స్థలాలో అక్రమంగానిర్మించిన ఇండ్లకు గాని, రోడ్లు అక్రమించుకొని ఇండ్లునిర్మిస్తున్నవారుగాని, కొండల్ని,గుట్టల్ని,చెట్లును నాశనం చేస్తున్న పెద్దమనుషులు మాత్రం వీరికి కనిపించరు,

కావున అధికారులు వేంటనే బాదితులకు క్షమాపన చేప్పి, కూల్చివేసిన ఇండ్లను అదేస్థలంలో పునర్‌నిర్మించాలని, అప్పటివరకు నివాసం ఏర్పటుచేయాలని, బాదితులకు నష్టపరిహారం చేల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖి మెరుగైన స్థానం సాధించాలి

**- 2018 గైడ్‌లైన్స్ పై అధికారులతో సమీక్షించిన కమిషనర్**
**- సిబ్బంది సమయపాలన తో విధులు నిర్వర్తించాలి**
**- ఇంటింటి నుండి తడి-పొడి చెత్త సేకరణ- విభజన నిర్వహించాలి**
**- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 లో విశాఖ నగరం మరింత మెరుగైన స్దానం సాధించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అభిలషించారు. కాన్ఫరెన్స్ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 నిబంధనల గురించి శనివారం ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భమగా మాట్లాడుతూ సిబ్బంది సమయపాలనతో, నిబద్దతతో విధులు నిర్వర్తిస్తే లక్ష్యం సాధించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. సోర్స్ సెగ్రిగేషన్ ద్వారా ఇంటింటి నుండి తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం లక్ష్యంగా ప్రజారోగ్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. కంపోస్ట్ యార్డులను, పిట్స్‌ను ఏర్పాటు చేసుకొని కంపోస్ట్ తయారీ, నిల్వ, మార్కెటింగ్‌కు అవకాశాలను సమీక్షించుకోవాలని పర్యావరణ హితంగా కంపోస్ట్ యార్డులను రూపొందించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు సకాలంలో విధులకు హాజరయి నిర్వర్తిస్తే "స్వచ్ఛ విశాఖ" సాధన సులభతరమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2017 లో విశాఖ 3 వ స్దానం సాధించడం అందరి సమిష్టి క!షికి నిదర్శనంగా భావించారు. ఇదే స్ఫూర్తితో 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు పాటించడం ద్వారా మరింత ఉన్నత స్దానం పొందడానికి అందరు హెచ్.ఓ.డి లతో బాటు సిబ్బంది చొరవ చూపాలని అభిలషించారు.

అన్ని షాపులలో డస్ట్‌బిన్లు ఉండేలా చూడాలని, పేర్కొన్నారు. అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఏ.యం.ఓహెచ్‌లకు, శానిటరీ వర్కర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్వచ్ఛ నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని, దానిని కొనసాగించాలని అభిలషించారు. పారిశుధ్య ప్రమాణాలను పెంపొందించడం ద్వారా విశాఖకు మరింత గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డా.ఏ.హేమంత్ 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ గావించారు.

# అజేయ శక్తిగా మహిళా మోర్చా



## కేంద్ర పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లండి

## ఎంపీ కంభంపాటి హరిబాబు

విశాఖపట్నం : ప్రధాని నరేంద్ర మోదీ కలల సాధనకు కృషి చేసిన వారిలో మహిళలే మొదటి వారని, భారతీయ జనతా పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, విశాఖ నగరంలో అజేయ శక్తిగా భాజపా మహిళా మోర్చా అవతరిస్తుందని విశాఖ ఎంపీ, ఏపీ భాజపా అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని శివాజీపాలెంలో సవేరా ఫంక్షన్ హాల్‌లో నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమకుమారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నగర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో ఉన్న 72 వార్డులలో ఉన్న మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు, నగర కార్యవర్గ సభ్యులు, నగర జనరల్ సెక్రటరీలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ హరిబాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజల బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ధనయోజన, సురక్షణ యోజన, సుకన్య సమ్మృద్ధి యోజన, ఉజ్వల యోజన, ఆవాస యోజన, ప్రధాన మంత్రి ముద్ర యోజన, స్టాండప్, ఫసల్ యోజన తదితర సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలను ఎంతగానో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన భారతీయ జనతా పార్టీలో మహిళల పాత్ర అమోఘమని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో మహిళలకే పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన చేసుకుని వాటి ఫలితాలను ప్రజలకు అందే విధంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ హాస్టళ్లలో సోలార్ సదుపాయాలు, హాస్టల్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాన మంత్రి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి వాటిపై విస్తృత ప్రచారం చేయడంలో నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి మరియు మహిళా మోర్చా సభ్యులు ఎంతగానో కృషి చేశారని ఆయన మహిళా మోర్చా సభ్యులకు తెలియజేశారు. ఇందుకుగాను మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమ కుమారికి తన ప్రత్యేక అభినందనలు అని ఎంపీ హరిబాబు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రేమ కుమారి ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి రావడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మహిళా నాయకులకు భారతీయ జనతా పార్టీలో ప్రత్యేక స్థానం కల్పించారని ఆయన తెలియజేశారు. భారతదేశ నిర్మాణంలోనూ, స్వాతంత్ర్యం తెచ్చే వారిలో స్త్రీలు ఎంతో ప్రాముఖ్యం వహించారని, మహిళా శక్తి అమోఘమని అభివర్ణించారు. అటువంటి మహిళలు సమాజంలో చైతన్యవంతమైతే దేశం చైతన్యవంతమౌతుందని అన్నారు. అటువంటి మహిళలు సమాజంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి అందరూ ప్రయోజనం పొందేలా కృషి చేయాలన్నారు.

మహిళా మోర్చా నగర కార్యవర్గ సమావేశంలో తీర్మానాలు

ఈ కార్యక్రమంలో సంస్థాగత కార్యదర్శి రవీంద్ర రాజు నగరంలో ఉన్న 72 డివిజన్లలో మహిళా అధ్యక్షులతో మాట్లాడుతూ మహిళా మోర్చా కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన మహిళా సంక్షేమ పథకాలు మహిళలకు చేరువయ్యేలా చూడాలని తెలిపారు.

మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమ కుమారి మాట్లాడుతూ నగరంలో ఉన్న 72 డివిజన్లలో మహిళా మోర్చా విభాగం ఎంతో బలంగా ఉండి, విశ్వాసంతో పని చేస్తున్నామన్నారు. ప్రతీ నిత్యం పార్టీ అభివృద్ధికి, పార్టీ కార్యక్రమాలు స్వచ్ఛ భారత్, విస్తారక్ యోజన (నా ఇల్లు - బిజెపి ఇల్లు), మొక్కలు నాటడం, తిరంగా ర్యాలీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్నామని ఆమె అన్నారు. ఇటీవల నిర్వహించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మహిళా మోర్చా తరపున ప్రచారం చేసి ఎన్నికల గెలుపునకు మహిళా మోర్చా తన వంతు పాత్ర పోషించిందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ జి. రవీంద్ర రాజు సమక్షంలో ప్రకటించడం జరిగింది. మొదటిగా మద్యపాన నియంత్రణకు పలు తీర్మానాలు చేయడం జరిగింది.

1) మద్యపానం అనేది అనేక కుటుంబాలను నాశనం చేస్తుంది. దీని వలన మహిళలు, కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీనిని పూర్తిగా అరికట్టలేము. కాని కొన్ని చర్యలు ద్వారా మద్యపాన నియంత్రణ చేయవచ్చునన్నారు.

2) ముఖ్యంగా మద్యపాన దుకాణాలను, స్కూల్, కాలేజీలు, దేవాలయాలు, రోడ్డు హైపేవలపై లేకుండా చర్యలు తీసుకోవాలి.

3) పిల్లలు చదువుకునే ప్రదేశాలకు దగ్గరగా మద్యపాన దకాణాలు ఉండడం వలన, మద్యం మత్తులో ఆడపిల్లలు, మహిళలుపై అకృత్యాలు ఎక్కువ అవుతున్నాయి.

4) దేవాలయాల దగ్గర మద్యపాన దుకాణాలు ఉండడం వలన, భక్తులకు ఇబ్బంది కారణంగా ఉంటుంది. అన్ని దేవాలయాలు వద్ద ఏ బెల్ట్‌షాపులు లేకుండా చూడాలి.

5) హైవేలపై రోడ్డు ప్రమాదాలకు ముఖ్యంగా 40 శాతం కారణము మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరుగుతుంది.

6) దీపావళి బాణసంచా సామాన్లు అమ్మే దుకాణాలు ఊరికి చివరగా ఎలాగ పెడతారో, అలాగే మద్యం దుకాణాలు ఊరికి చివరిగా పెట్టడం వలన కొంత వరకు మద్యపానాన్ని నియంత్రించవచ్చునని అన్నారు.

ఈ మద్యపానాన్ని పూర్తిగా నిషేధించేందుకు మహిళలు తీవ్రంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో సమైక్య రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి. చలపతిరావు, విశాఖ నగర అధ్యక్షుడు ఎం. నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌వివిఎస్ ప్రకాశ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి,, మహిళా మోర్చా ఇన్‌ఛార్జి కేశవ కాంత్, నగర జనరల్ సెక్రటరీలు దుర్గాభాయి, సుహాసినీ ఆనంద్, దీపిక, రత్నకుమారి, పావని, రాజకుమారి, అప్పలకొండ తదితరులు, మరియు అన్ని వార్డుల మహిళా నాయకులు పాల్గొన్నారు.







# ప్రేమానుబంధాల రాఖీ పౌర్ణమి



అన్నా చెల్లెళ్ళ - అక్క తమ్ముళ్ళ అనుబంధానికి రాఖీ పండుగ ఒక ప్రతీక అమ్మానాన్నలతో సమానంగా ప్రేమను పంచిన సోదరులకు అన్నింటా విజయం కలగాలని ఆకాంక్షిస్తూ కట్టే రాఖీలో ప్రేమానుబంధాల ముడి ఉంది. కులం, మతం అనే భేదాలు లేకుండా భారతదేశమంతా ఒక వసుదైక కుటుంబం అని చాటే ఒక అర్థం ఈ రాఖి పండుగలో ఇమిడి ఉంది.

అన్నదమ్ములు లేని వారు కూడ తాము సోదరులుగా భావించుకునే వ్యక్తులకు రాఖీని కట్టి ఈ పండుగను చేసుకుంటారు. ఆ క్షణంలో చెల్లిపోయేది కాదు. జీవితాంతం నిలిచిపోయేది. అన్నయ్య కలలు పండాలన్నా చెల్లాయి మనస్సు నిండాలన్నా అది స్వఛ్ఛమైన రక్షాబంధన్‌కే సాధ్యం. శ్రావణమాసం శుక్లపక్ష పౌర్ణమి రోజున వచ్చే పవిత్ర పర్వదినాన్ని శ్రావణ పౌర్ణమి అంటారు. ఆ రోజు రాఖి పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, రక్షికా పూర్ణిమ, రక్షీ సాలునో, సారవీ పూర్ణిమ,, నారికేళ పూర్ణిమ,, నార్లీ పున్నమి ఇలా వివిధ పేర్లతో ఈ పండుగను భారతదేశమంతా జరుపుకుంటారు. పూర్ణిమనాడు సంపూర్ణ చంద్ర దర్శనం లభిస్తుంది. మనస్సుకు చంద్రుడు అధిపతి కావడంతో సంపూర్ణ చంద్ర దర్శనం వల్ల మనస్సు ఉప్పొంగి ఆనంద సంద్రమవుతుంది. సముద్రుడు ఉవ్వెత్తున లేచే కెరటాలతో ఎగిసెగిసి పడతాడు. ఉత్తుంగ తరంగాలతో మానవాళికి ఆనందం కలిగిస్తాడు.

భారతీయ సంప్రదాయములో రాఖి పౌర్ణమి విశిష్టమైన స్థానం కలిగివుంది. మహాభారత కథలోనూ రక్షాబంధన ప్రసక్తి మనకు కనిపిస్తుంది. ధర్మరాజు కృష్ణుడిని రక్షాబంధన విశేషాలను గురించి అడిగినప్పుడు కృష్ణుడు దీనివల్ల కలిగే మేలును ఆయనకు వివరించాడు. రక్షాబంధనాన్ని ఒకసారి కట్టించుకుంటే ఇక ఆ సంవత్సరమంతా దుష్ట, ప్రేత, పిశాచ బాధ ఉండదని, అనారోగ్యాన్ని, అశుభాన్ని పోగొడుతుందని కృష్ణుడు చెప్పాడు. ఈ సందర్భంగా పూర్వం జరిగిన ఓ సంఘటనను కూడా ఆయన వివరించాడు.

పూర్వకాలంలో దేవతలకు, రాక్షసులకు విపరీతంగా యుద్ధం జరుగుతుండేది. ఆ యుద్ధంలో రాక్షసుల ధాటికి దేవతలు తట్టుకోలేక బాధపడుతుండేవారు. ఆ పరిస్థితి చూసి ఎలాగైనా దేవేంద్రుడికి విజయం కలగాలని ఇంద్రుడి భార్య శచీదేవి అతడికి రక్ష కట్టింది. ఆ తర్వాత యుద్ధానికి వెళ్ళిన ఇంద్రుడు రాక్షసులను చీల్చి చెండాడాడు. రక్షాబంధనానికి అంత గొప్ప శక్తి ఉంది.

ఒకరి సుఖాన్ని, ఉజ్వల భవితవ్వాన్ని మరొకరు కాంక్షించి ఆనందాన్ని పంచుకుంటారు. సోదరీలు తమ తోబుట్టువులైన అన్నదమ్ములకు రాఖీలు కట్టి వారి క్షేమం కోసం భగవంతుని ప్రార్థిస్తారు. భారతదేశంలో రాఖీ పండుగ (రక్షాబంధనం) ముఖ్యంగా ఉత్తరాది వారి సాంప్రదాయమైనప్పటికీ దక్షిణాదికి కూడా సంక్రమించడం వల్ల యావత్ భారతదేశంలో జరుపుకొంటారు.

అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టిన సందర్భంగా సోదరులు వారికి బహుమతులు ఇవ్వడంతో పాటు, తమ సోదరీల రక్షణ బాధ్యతను తమ విధిగా భావించడం ఈ పండుగలోని ఆంతర్యం.

భిన్నత్వంలో ఏకవత్వం సాధించబడాలంటే రాఖీ పండుగ ఆవశ్యకత ఎంతయినా ఉంది. మనుషులు మారినా, ఆత్మీయతలు, అనుబంధాలు విలువలకు తిలోదకాలు ఇవ్వకుండా అనురాగాల పండుగగా ఇది పది కాలాల పాటు నిలుస్తోంది. నా అన్నవారు లేకపోయినా అమితంగా ఆత్మీయ అనురాగాలను పంచుకునే స్త్రీ పురుషుల మధ్య కూడా రక్షాబంధన్ పవిత్రతను ఆపాదిస్తోంది.



మహాబలవంతుడు, దానశీలుడు, రాక్షస రాజైన బలిచక్రవర్తిని దేవతల కోరికపై విష్ణువు తన శక్తిలో బంధించాడు. అంతటి విష్ణు శక్తి కలిగిన రక్షాబంధన్‌ను నీకు కడుతూ నిన్ను బంధిస్తున్నాను.

ఆ శక్తి నిన్ను ఎల్లవేళలా కాపాడుతుంది. ఓ రక్షాబంధనమా! నువు స్థిరత్వంతో వుందువుగాక అంటూ నోటికి తీపిని అందిస్తారు.

సోదరుని జీవితం ఎల్లప్పుడూ సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మనస్ఫూర్తిగా ప్రతి సోదరి దైవాన్ని స్మరిస్తుంది. ఈ విధంగా రక్షాబంధన్‌కు చారిత్రక విశిష్టత కూడా లభించింది.

## నెల్లిమర్ల నియోజకవర్గంలో కేంద్రమంత్రి పర్యటన



విజయనగరం : పార్లమెంటు సభ్యుల నియోజకవర్గ నిధులను వృధా కాకుండా చూసే లక్ష్యంతో తన నియోజకవర్గంలో ఈ నిధులను అవసరమైన చోట పూర్తి సద్వినియోగం జరిగేలా వ్యయం చేస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన మంత్రి పి.అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. వెటర్నిటీ సెంటర్లలో చంటి బిడ్డలకు వేడినీళ్లు అవసరమని, వేడినీళ్ల కోసం సమీపంలోని హొటళ్ల నుండి తెచ్చుకొనే పరిస్థితి వుందని, దీనిని గమనించి ఆసుపత్రుల్లో సౌరవిద్యుత్‌తో వేడినీళ్ల సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలోని హైస్కూళ్లలో బాలికలు నేలపైనే కూర్చొని చదివే పరిస్థితులు ఉన్నాయని గుర్తించి 60 వేల మంది బాలికలకోసం పాఠశాలల్లో ఎం.పి. నిధులతో బల్లలు సమకూర్చామన్నారు. ఈ సౌకర్యం సమకూరడంతో ఆయా బాలికలు, వారి తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా వున్నట్టు చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గంలోని డెంకాడ మండలంలో అమకాం, డెంకాడ మండల కాంప్లెక్స్‌ల వద్ద పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు డెంకాడ మండల పరిషత కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యావ్యవస్థ ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలన్నది విద్యావేత్తలే నిర్ణయిస్తారని, ఏ విధానమైనా దేశంలో విద్యా ప్రమాణాలు మెరగుపడేందుకు దోహదపడేదిగా వుండాలని, ప్రపంచ దేశాలతో పోటీపడేలా వుండాలన్నారు. ప్రపంచంలో విమాన ప్రయాణీకుల వృద్ధిరేటు మన దేశంలోనే ఎక్కువగా వుందన్నారు. అయితే మన దేశంలో కార్గో సేవలపై అంతగా దృష్టి సారించలేదని చెప్పారు. కార్గో సేవలు మెరుగుపడితే మనం పండించే వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండు ఏర్పడుతుందని తద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంలో భాగంగా నిర్మాణసంస్థ ఎంపికకు నోటిఫికేషన్ జారీ అయ్యిందని, నిర్మాణ సంస్థ ఎంపిక జరిగి పనులు ప్రారంభిస్తే మూడు, నాలుగేళ్లలో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు పూర్తయి అందుబాటులోకి వచ్చేందుకు 8 సంవత్సరాలు పట్టిందని, అయితే భోగాపురం ఎయిర్‌పోర్టు త్వరితగతిన నిర్మాణం జరుపుకుంటుందన్నారు.

మునిసిపాలిటీ డంపింగ్‌యార్డు సమస్యపై జాయింట్ కలెక్టర్ కు అధికారాలు వున్నాయని, ఆయన చర్యలు తీసుకోవలసి వుందన్నారు. గతంలో గుణుపూరుపేట వద్ద డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసినపుడే కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసి వుంటే ఈ సమస్య వచ్చేది కాదన్నారు.

విలేకరుల సమావేశంలో నెల్లిమర్ల శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామి నాయుడు, తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మండల పరిషత్ అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు మండల నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల చొరవతో బెల్టుషాపుల నియంత్రణ





విజయనగరం: స్థానిక జిల్లాలో బెల్టు షాపుల విక్రయాలు పోలీసుల చొరవతో నియంత్రించినట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు జిల్లాలో బెల్టు షాపులతో మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపారు. మండల స్థాయిలో గల ప్రభుత్వం నుండి అనుమతి పొందిన లైసెన్సుడ్ వైనుషాపులు, వాటికి అనుసంధానంగా విక్రయాలు జరిపే బెల్టుషాపుల వివరాలను పోలీసులు మొట్టమొదట సేకరించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం దాడులను నిర్వహిస్తూ, బెల్టు షాపుల విక్రయాలను అదుపులోకి తీసుకువచ్చారు. జిల్లా వాప్తంగా 114 బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. 202 మంది మద్యం విక్రయదారులను అరెస్టు చేసి, వారి నుండి 4145 మద్యం బాటిల్స్‌ను స్వాధీన చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసినప్పటికీ బెల్టుషాపులతో గ్రామాల్లో మద్యం విక్రయాలను మళ్ళీ మళ్ళీ కొనసాగించే విక్రయదారులపై సస్పెక్ట్ షీటులు తెరవడం, వారికి మద్యం విక్రయించే లైసెన్సుడ్ మద్యంషాపుల యజమానులను కూడా కేసులలో బాధ్యులు చెయ్యడంతో ఈ అనధికార విక్రయాలకు బ్రేకు పడింది. బెల్టుషాపులతో మద్యం విక్రయాలకు పాల్పడుతున్న 13 అనుమతి పొందిన మద్యం షాపులపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖ ఎక్సైజ్ శాఖకు నివేదించింది.

ఈ వరుస దాడులు, సంఘటనలతో ఉలిక్కిపడిన మద్యం వ్యాపారులు తమ అనధికార విక్రయాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. అదే విధంగా అనధికార రీచ్‌ల నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలను కూడా సీజ్ చేయాలని ఎస్పీ ఇచ్చిన ఆదేశాలతో పోలీస్ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఇసుకను అక్రమంగా అనధికార రీచ్‌ల నుండి తరలిస్తున్న వారిపై 63 కేసులు నమోదు చేసి, 143మందిని అరెస్టు చేశాఉ.

## రోడ్డు పనులు నాణ్యతతో నిర్మించాలి

విజయనగరం: జిల్లాలోని డెంకాడ మండల ప్రజా పరిషత్ కాంప్లెక్సు నుండి గుణుపూరు పేట వరకు నిర్మించనున్న రోడ్డు పనులను నాణ్యతతో నిర్మించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఆదివారం ఆయన నాబార్డు ఆర్ఐడిఎఫ్-21 రూ.2 కోట్ల నిధులతో నిర్మించనున్న రోడ్డు పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేసారు. మొదటి విడతగా రూ.1.75 కోట్లతో నిర్మించనున్న 1.60 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ రోడ్డు నిర్మాణం వలన డెంకాడ మండలం నుండి మండల పరిషత్ కార్యాలయంనకు వచ్చే గుణుపూరుపేట, ఆర్.ముంగినాపల్లి, కె.ముంగినాపల్లి, కె.కొల్లాం, డి.కొల్లాం, చొల్లంగిపేట తదితర 13 గ్రామాల ప్రజలకు 6 కిలో మీటర్లు దూరం తగ్గి ఎంతో ప్రయోజనం చేకూరనుంది. 12 మాసాలలో ఈ రోడ్డు పనులు పూర్తి చేయవల్సివుంది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పి.నారాయణస్వామి నాయుడు, జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్, జె.సి-2 కె.నాగేశ్వరరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, జిల్లా టిడిపి అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, డ్వామా పిడి రామచంద్రరావు, డెంకాడ ఎం.పి.పి. కంది చంద్రశేఖర్, జెడ్‌పిటిసి పి. అప్పలనారాయణ, ఎంపిడిఒ నిర్మల, తహసిల్దారు పెంటయ్య, పంచాయితీరాజ్ (ప్రొజెక్టు) ఇఇ శ్రీనివాసరావు, డి.ఇఇ శర్మ, జె.ఇ.బంగారు నాయుడు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## 'అరకు కాఫీ'కి మహా గిరాకీ

గిరిజన సహకార సంస్థ(జిసిసి) మరో అడుగు ముందుకేయబోతుది. మార్కెట్లో జిసిసి ఉత్పత్తులకు వున్న గిరాకీనీ బట్టి సరికొత్త ఉత్పత్తులకు శ్రీకారం చుడుతోంది.

ఉష్ణోదకాల్లో కాఫీకి మంచి పేరుంది. ఫిల్టర్ కాఫీ చుక్కపడందే.. దినచర్యలు మొదలు కావు కొందరికి! ఆఫీసకు వెళ్లే ముందు కాఫీ, ఆఫీసుకు చేరుకోగానే కాఫీ, ఆఫీస్ నుంచి ఇంటికి రాగానే కాఫీ. కొందరు కాఫీకి అంత ప్రాధాన్యం ఇస్తారు. అయితే ఈ కాఫీ రాగం మొదలైంది మాత్రం తొమ్మిదో శతాబ్దంలో. అదీ ఇథియోపియాలోని మారుమూల కొండ ప్రాంతంలో. అక్కడ రోజూ మేత మేస్తున్న గొర్రెలు కొన్ని మొక్కలకు ఉన్న కాయలను తిని ఉత్సాహంగా పరిగెత్తడం కాపరి గమనించాడట. ఆ కాయల్లో ఏదో విషయం ఉందని వాటిని ఉపయోగించడం మొదలుపెట్టాడట. కొద్దిరోజుల్లోనే ఆ కాఫీ గింజల మహిమ ఆ నోటా ఈ నోటా ఇథియోపియా అంతా పాకాయి. తర్వాత కొన్ని దశాబ్దాలకు ఈజిప్ట్, యెమన్ దేశాలకు తెలిసొచ్చింది. పదిహేనో శతాబ్దం నాటికి మధ్య ప్రాచ్య దేశాలకు కాఫీ చేరువైంది. అప్పట్లో జర్మన్ డాక్టర్ ఒకరు.. నరాల బలహీనతతో బాధపడుతున్న వారికి కాఫీ గింజలు కాచుకుని తాగమని సలహా ఇచ్చేవాడట. అదీ మరి కాఫీ అంటే. అయితే కాఫీ గింజలను పానీయంగా చేసుకుని తాగడం ఎప్పట్నుంచి మొదలుపెట్టారో కచ్చితంగా తెలియ రాలేదు. పదహారో శతాబ్దంలో ఉత్తర అమెరికావాసులు కాఫీని సేవించేవారని చరిత్రకారుల అంచనా. బ్రిటిష్ పాలకులతో పాటు కాఫీ మన ఇండియాకు పరిచయమైంది.






